# గీతం లో ఉచితంగా ఐదేళ్ల ఎమ్మెస్సీ కోర్సు

## విద్యార్థులకు లారెస్ ల్యాబ్స్ నెలవారీ స్కాలర్‌షిప్‌లు

గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ద్వారా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఐదేళ్ల ఎమ్మెస్సీ కెమిస్ట్రీ కోర్సును నిర్వహిస్తున్నట్లు ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అరుణలక్ష్మి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో ఎంపిసి లేదా బైపిసి సబ్జెక్టులలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. ప్రవేశం పొందే విద్యార్థులకు ప్రముఖ ఔషధ తయారీ పరిశ్రమ లారెస్ ల్యాబ్స్ వార్షిక ఫీజును చెల్లించడంతో పాటు, సంవత్సరానికి 50 వేల రూపాయల స్కాలర్‌షిప్‌ను అందజేయనుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఐదేళ్ల ఎమ్మెస్సీ కెమిస్ట్రీ కోర్సు లో భాగంగా ఆర్గానిక్, ఇన్ ఆర్గానిక్, ఫిజికల్ మరియు అనలటికల్ కెమిస్ట్రీ అంశాలను కెమికల్ ఇంజనీరింగ్‌లో కీలకమైన సబ్జెక్టులతో పాటు బిజినెస్ కమ్యూనికేషన్ ఇంగ్లీష్, మేనేజ్‌మెంట్ అంశాలను బోధిస్తామన్నారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి మేనేజ్‌మెంట్ నిపుణతతో పాటు కెమికల్ ఇంజనీరింగ్, కెమిస్ట్రీ లోని కీలక సబ్జెక్టులపై పట్టు లభిస్తుందన్నారు. ఔషధ రంగంలో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులపై ఎమ్మెస్సీ కెమిస్ట్రీ కోర్సుల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఉంటుందని, ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. అలాగే ఎమ్మెస్సీ కెమిస్ట్రీ కోర్సు ను పూర్తి చేసిన విద్యార్థులకు లారెస్ ల్యాబ్స్ లో ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరుగుతుందని తెలిపారు. ఈ కోర్సుకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం గీతం విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ **www.gitam.edu** ను పరిశీలించాల్సిందిగా సూచించారు. డౌన్‌లోడ్ చేసుకున్న దరఖాస్తులను పూర్తి చేసి మే 25వ తేది లోగా ప్రిన్సిపాల్, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, గీతం యూనివర్సిటి, రుషికొండ, విశాఖపట్నం-530045 అనే చిరునామాకు పంపవలసిందిగా సూచించారు. విద్యార్థులకు జూన్ 5వ తేదిన జరిగే జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష “గీతం సైన్స్ అడ్మిషన్ టెస్ట్ - 2017” నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 60 మార్కులకు నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షను కెమిస్ట్రీ, ఫిజిక్స్, మేథ్స్/బయాలజీ నుంచి ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. గంట కాల వ్యవధి గల ఈ ప్రవేశ పరీక్ష లో లభించే ర్యాంకు ఆధారంగా ప్రవేశం కల్పిస్తామని పేర్కొన్నారు.

**తేది: 08-05-2017,**
**విశాఖపట్నం.**

**ఎన్.వి.నరసింహం**
**పత్రికా సంబంధాల అధికారి**